01ATP30F_01ATP30F.qxd 30-10-2024 PM 11:07 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 31 అక్టోబర్ 2024 | పేజీలు : 04

కె,కె అగ్రహారం గ్రామస్తులు కలసికట్టుగా సేచ్చగా జీవించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోదుకుమార్,జిల్లా ఎస్పీ జగదీష్

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 30 ప్రభాతవార్త

కెకె అగ్రహారం గ్రామస్తులు కలసికట్టుగా, సేచ్చగా జీవించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. బుదవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కెకె అగ్రహారం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామంలో కలెక్టర్ తోపాటు జిల్లా ఎస్పీ జగదీష్ తదితరులు ఎస్సీ కాలనిలో పర్యటించి ప్రజలతో మాట్లడి పలు వివరాల పై ఆరా తీశారు. ఎస్సీ కాలనీలోని జల్లిపల్లి నాగన్న ఇంటికి వెళ్లి ఇంట్లో ఎవరు ఉంటారు, ఏం పనిచేస్తారు పల్లెలో అందరు కలిసిమెలసి ఉంటారా గొడవలు జరుగుతున్నాయా జాతి పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నాయి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంజప్ప ఇంటికి వెళ్లి ఇంట్లో గ్యాస్‌కనెక్షన్ ఉందా గ్రామంలో ఆలయం ఉందా అందరూ వెళ్లున్నారా, ఏమై నా సమస్యలు ఉన్నాయా అంటూ వివరాలను అడిగి తెలుసుకొని వారింట్లో మంచినీరు తాగారు. అనంతరం గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌తో మాట్లడుతూ గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటుచేయాలని, మెయిన్ రోడ్ నుంచి గ్రామానికి వచ్చేరోడ్డు వంపులు తిరిగి ఉండడంతో తరుచు ప్రమాదాలు జరుగు చున్నా యని జిల్లా కలెక్టర్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులను కోరారు. ఈ విషయమై స్మశాన వాటిక ఏర్పాటుకు భూమిని గుర్తించా లని, రహదారుల మరమత్తుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్డీవో తహశీల్దా ర్లను జిల్లాకలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో రచ్చబండ పై కూర్చున్న ప్రజలతో జిల్లా కెక్టర్, ఎస్పీ సమావేశం అయ్యారు. గతంలో గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి ఉండేదని కులాలవారిగా మనుషులను విడగొట్టి తక్కువ, ఎ క్కువ చూసేదని ఇప్పుడు అది తక్కు వ అయిందని అయితే అది సంపూర్ణంగా ముగిసి పోలేద న్నారు. జిల్లా వ్యాప్తంగా 50 వందల్లో కేసులు ఉన్నాయని మన మనసులో నుంచి తక్కు వ ఎక్కువ అనేది తీసివేయాల న్నారు. ఇందుకు ముఖ్య మైనది చదువు అని తప్పని సరిగా పిల్లలను చదివించాల న్నారు . గ్రామంలో స్వేచ్ఛ వాతావరణం తయారు చేసే బాధ్యత ప్రభుత్వ అదికారుల పై ఉందన్నారు. ఈ కార్యక్రమ ంలో వారితోపాటు ఆర్డిఓ వసంతబాబు, మండల ప్రత్యేక అదికారి ఐసీడిఎస్ పిడి శ్రీదేవి బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనే యులు, తహశీల్దార్ పుణ్యవ తి, గ్రామ సర్పంచు, ఎంపీపీ దాసరి సునీత, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిట రింగ్ కమిటి సభ్యలు దాన్, యల్లన్న, సాకే చిరంజీవి, ఎంఎండి ఇమామ్, సీఐకరుణాకర్, గ్రామస్తులు రాము, సంజప్ప, ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర నాయకులు రామాంజి నేయులు వివిద శాఖల అదికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాలని వాసులతో మాట్లడుతున్న జిల్లా కలెక్టర్,ఎస్పీ.

సత్యసాయి జయంతిఉత్సవాలకు యుద్ధప్రాతిపదిక పనులు పూర్తి చేయండి

-జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్

సమావేశంలో మాట్లాడుతున్నజిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:

భగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆయాశాఖల అధికారులు సమన్వయంతో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈమేరకు బుధవరాం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, డిఆర్ఓ ఎల్.విజయసారథి, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్‌ఛైర్మన్ తుంగ ఓబుళపతి, ట్రస్ట్ ప్రతినిధులతోకలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కనీవినీ ఎరుగనిరీతిలోనవంబర్ నెల 15, 16 తేదీల్లోగా ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా పుట్టపర్తి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కగలకుండా ఆర్‌టిసి శాఖ హెల్ప్ డెస్క్‌లు, పారిశుద్ధ్యంపై ఎక్కడా మాట రాకుండా మున్సిపల్ సిబ్బంది, అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని, త్రాగునీటి, అప్రోచ్ రోడ్లు, మరుగుదొడ్లు, ఉచిత వైద్యశిబిరం, అన్నదానం చేసే వారు తగు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. చిత్రావతి నిండు కుండలా ఉండడంతో ఎవరూ లోపలికి దిగకుండా చూడాలని, గజ ఈతగాళ్ళను కూడా సిద్ధంగా ఉంచాలన్నారు. ఏయిర్‌పోర్టు నుండి పుట్టపర్తి వరకు అక్కడక్కడ ఉన్న ముళ్ళ కంపలు తొలగించాలని, పుట్టపర్తి ఆర్‌డిఓను 99వ జంయతిఉత్సవా లకు నోడల్ ఆఫీసర్‌గా నియమించినట్లు తెలియ జేశారు. కలెక్టరేట్, పుట్టపర్తి ఆర్‌డిఓ కార్యాలయంలో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 24 వరకు సత్యసాయి జయంతి వేడుకలు విజయవంతం చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలోసహాయ సహకారా లు అందించాలన్నారు. పటిష్ట బందోబస్తుతో పాటు మరమ్మత్తులు, పెండింగ్ పనులు పూర్తి చేయాలని, స్థానిక హోటళ్ళు, లాడ్జిల యజమా నులతోసమావేశం నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రశాంతి నిలయంలో ఎలాంటి మాదక ద్రవ్వాలు వాడకుండా చూడాలని, పార్కింగ్‌కు అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నా రు. 104,108 వాహనాలు సిద్ధంగా ఉంచాల న్నారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, జయంతి ఉత్సవాలకు సుమారు 20 వేల వరకు భక్తులు రావచ్చని అంచనా ఉందన్నారు. ప్రత్యేక మెడికల్ క్యాంప్‌లు, ఫుట్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామని, 18న వేణుగోపాల స్వామి రథోత్సవంతో ఉత్సవాలు ప్రారంభమౌతాయని, 19న మహిళా దినోత్సవం, 20,21 తేదీలలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, 22న శ్రీసత్యసాయి యూనివర్శిటీ స్నాతకోత్సవం, ఇందులో గొప్ప శాస్త్రవేత్త సేతురామన్ పాల్గొంటారని, 23వతేదిన భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్‌డిఓ సువర్ణ, ట్రస్ట్ ప్రతినిధులు సి.వి.వాసుదేవన్, కోటేశ్వరరావు, చలం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హాజరైన వివిధ శాఖల అధికారులు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిదులు

నేల చూపు చూస్తున్న ఉల్లి ధర

కన్నీటి పర్యంతం అవుతున్న రైతు

- అప్పుల ఊబిలో ఉల్లి రైతు

దెబ్బతిన్న ఉల్లిపంట

అనంతపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో ఉల్లిసాగు చేసిన రైతులు అనేక ఇక్కట్లకు గురవుతున్నారు. కష్టపడి స్పందించిన ఉల్లికి ధరలు లేక రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. గుత్తి, పామిడి, పెద్దవడుగూరు, యాడికి తదితర మండలాల్లో మండలాల్లో ఉల్లిసాగు చేశారు. ఇక్కడిప్పుడే కోత కోస్తున్నారు. సగానికి పైగా ఉల్లి కుళ్లిపోయింది. ఎకరాకు పదిహేను ప్యాకెట్లు సరిగా ఉండటం లేదు. 50 కెజిల ప్యాఎట్ ధర అమాంతం పడిపోయి వంద రూపాయలు అడుగుతున్నారు. మరోవైపు కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో ఉల్లి రైతుల కష్టాలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. ఈనామ్ సర్వర్ సమస్యతో కొనుగోలు మందకొడిగా కొనసాగుతున్నాయి. వారం రోజులుగా రేయింబవళ్లూ పడిగాపులు కాశారు. సరుకు కుళ్లి పోవడంతో పెద్ద ఎత్తున నష్టపోయారు. వ్యాపారస్తులు ధరలు తగ్గించే రైతులను నిలువుగా దోపిడి చేస్తున్నారు. క్వింటాళుకు వెయ్యి రూపాయలు ధర తగ్గించేశారు. వ్యాపారస్తులు పది లాట్లు గరిష్ట ధర రాసి మిగిలిన సరుకుంతా రెండు నుంచి మూడు వేల లోపే ధర రాశారు. గత వారంలో మధ్యస్థ ధర 3,919 రూపాయలు ఉంటే ప్రస్తుతం 2,669కి పడిపోయింది. మార్కెట్‌కు ఉల్లి సరుకు పోటెత్తడంతో వ్యాపారస్తులు సిండికేటయ్యారు. సరుకు నాణ్యత సరిగా లేదని పచ్చి సరుకు ఎక్కువగా ఉ ందని, ముతికుళ్లు ఉందంటూ ఏదో ఒక సాకుతో తక్కువ ధరకు సరుకు తీసుకుంటున్నారు. రైతుల సమస్యపై దృష్టి సారించాల్సిన మార్కెట్ కమిటీ పట్టించుకోలేదు. మార్కెట్ కమిటీ సభ్యులు సత్వరమే సరుకు నాణ్యత బట్టి గిట్టుబాటు ధరలు వచ్చేలా వ్యాపారస్తులను ఒప్పించాల్సి ఉంది. ప్రభుత్వం ఏమి పట్టనట్లు సంబంధం లేని వ్యవహారం అన్నట్లు మీనమేషాలు లెక్కిస్తున్నారు. కర్నూలు మార్కెట్ యార్డులో గత కొన్ని రోజులుగా ఉల్లి రైతులు పడుతున్న కష్టాలను గౌతమ బుద్ధ అభివృద్ధి సమాఖ్య ఉపాధ్యక్షుడు బాయినేని నాగేంద్ర ప్రసాద్, ఇతర ప్రతినిధులు పరిశీలించారు. అధికారులు నిర్లక్ష్యానికి నిరసన వ్యక్తం చేస్తూ.. ధర్నా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఈనామ్ సర్వర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దాదాపు వారం రోజులుగా సర్వర్ పని చేయక అధికారులు ఏమి చేయలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితిని మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల కురిసిన వర్షాలు ఉల్లి రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి. వ మార్కెట్‌లో కాస్తోకూస్తో రేటు ఉండనుకుంటే రైతులు ఆశలు ఆవిరయ్యాయి. అప్పులు చేసి పంట సాగు చేసి నష్టాల ను మూటగట్టు కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రజాపు రం రైతులు బాబా ఫకృద్దీన్ వాపోయా రు. కోడుమూరు మండలంలోని వెంకటగిరి గ్రామం ఉల్లిసాగుకు ప్రత్యేకం, ఇక్కడ ఏటా ఖరీఫ్ సీజన్ కింద సుమారు 2వేల ఎకరాల్లో ఉల్లి పంట వేస్తారు. ఈ గ్రామ రైతులు గత కొన్నేళ్లుగా ఉల్లిని మాత్రమే సాగు చేస్తున్నా రు. గ్రామంలో నల్లరేగడి పొలాలు అధికం, మంచి పదునైన వర్షం కురిస్తే సుమారు 20 రోజుల వరకు మొక్కకు తడి అవుతుంది. ఉల్లిసాగు నీరు చాలా అవసరం వర్షంపై నమ్మకం ఉంచి రైతులు ఉల్లిసాగు చేస్తారు. వర్షాధారం కింద సాగయ్యే ఉల్లి మూడు నెలల కాలవ్యవధిలో చేతికందు తుంది. రజాపురం, పెద్దోడ్డి అబ్బేదొడ్డి ఈ ఏడాది జులై ఆఖరు నుంచి ఉల్లినాట్లు వేశారు. పంట సాగుకాలంలో అడపాదడపా వర్షాలు పడటంతో ఉల్లి బెట్ట లేకుండా ఎదిగింది. అయితే వరుసగా వర్షాలు కురవడంతో వర్షపు నీరు నిలిచి బురదగా మారాయి. ఉల్లి కోతలు ఆలస్యమయ్యాయి. పంట నాణ్యత దెబ్బతింది. వర్షాలు తెరపిచ్చాక రైతులు కోతలకు దిగడంతో కూలీలకు డిమాండ్ పెరిగింది. ఎకరా ఉల్లి పీకేందుకు రూ.2వేలు, కోతకు రూ.9వేలు పొలంనుంచి ఉల్లికల్లం చేర్చుటకు ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.వెయ్యి, గ్రేడింగ్ చేయడానికి ఒక్కొ కూలీకి రూ.600 చొప్పున ఖర్చు అయ్యిందని రైతులు అంబటి రామకృష్ణ, బాలన్న, చగొండ రామాంజినేయు లు, బాషా తెలిపారు. ఎకరా ఉల్లి సాగు పెట్టుబడికి రూ.80వేలుపైనే అయ్యిందని వాపోయారు. అధిక వర్షాలతో ఉల్లి దెబ్బతిని 30 నుంచి 50 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది. వేలకు వేలు పెట్టుబడితోసాగుచేసి రైతులు ఉల్లి అమ్ముకోవడానికి పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లు నెమ్మదించడంతో గ్రామాల్లోకి వ్యాపారులు రావడంలేదు. దీంతో గతవారంరోజులుగా కల్లాల్లోనే ఉల్లిని ఆరబోసుకున్నా రు. రోజు గ్రేడింగ్ చేసుకుంటూ కాపాడుకుంటున్నారు. కల్లాల్లోనే ఉల్లిని ఆరబోసుకున్నారు. రోజూ గ్రేడింగ్ చేసుకుంటూ కాపాడుకుంటున్నారు. కల్లాల్లోనే గడుపుతున్నారు. అయితే కర్నూలు మార్కెట్‌లో ఉల్లి దిగుబడులు పెరిగి కొనుగోళ్లు జాప్యం కావడంతో రెండు రోజుల నుంచి ఇద్దరు, ముగ్గురు రైతులు కలిసి తాడేపల్లి గూడేనికి ఉల్లిని తరలిస్తున్నారు. ప్రభుత్వం మార్కెట్ వ్యవస్థను సప్లై చైన్ వ్యవస్థను పటిష్టం చేస్తే రైతు బాగుపడతారు. లేకపోతే అప్పుల ఊబిలో కూరుకుపోయి వ్యవసాయం మానుకుంటాడు. ప్రభుత్వం సత్వరమే మార్కెట్ వ్యవస్థను, ఈనామ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ చిన్న సన్నకారు రైతులకు ఊతమిచ్చే విధంగా రూపకల్పన చేయాలని డా.ముచ్చుకోట సురేష్‌బాబు, ప్రొ.జి.వెంకటరెడ్డి కోరారు.

సుఖశాంతులతో దీపావళి పర్వదినం జరుపుకోవాలి - జిల్లా ఎస్‌పి

పుట్టపర్తి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా ప్రజలు మరియు జిల్లా పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు, పాత్రికేయులు ప్రతిఒక్కరూ సుఖశాంతులతో దీపావళి సంబరాలుజరుపు కోవాలని జిల్లా ఎస్‌పి వి.రత్నకోరారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదలచేస్తూ దీపావళివేడుకలు అందరి జీవితాల్లో చీకట్లను పారద్రోలి వెలుగులు తీసుకురావాలని, మరిన్ని కాంతులు విరాజిల్లాలని ఆకాంక్షించారు. త్రపి యేడాది లాగే ఈ యేడాది కూడా దీపావళి బాణ సంచాను జాగ్రత్తలు తీసుకొనికాల్చాలని, పిల్లలు, ముసలివారు, హృద్రోగుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు శబ్దకాలుష్యం ఎక్కువగా కలగకుండా తగినజాగ్రత్తలతో బాణాసంచా పేల్చాలని విజ్ఞప్తి చేశారు.

అధికారుల పేరుచెప్పి పైసా వసూలు 4 లో...

ప్రభుత్వంతో సమానంగా ఆర్డీటీ సేవలు చేస్తోంది

మహిమాన్విత్వానికి నిలువుటద్దం 4 లో...





మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు - రామ్మోహన్ చౌదరి

కంబదూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త

కంబదూరు మండల ప్రజలందరికీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ జడ్పిటిసి కరణం రామ్మోహన్‌చౌదరి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు దీపావళి పండుగను జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికీ జీవితాల్లో చీకట్లు తొలగిపోయి ఆ భగవంతుడు వెలుగులను ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.

జాతీయ ఐక్యతా దినోత్సవం

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:

జాతీయ ఐక్యతా దినోత్సవాన్నిజరుపుకుంటున్న దృశ్యం

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎఫ్ మరియు రాజనీతి శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా 2014సంవత్సరం నుండి జరుపుకుంటున్నామని, భారతదేశాన్ని అఖండ భారతదేశాన్ని చేయడంలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ పాత్ర ఎంతో శ్లాఘనీయమని, భారతదేశానికి స్వతంత్ర్యం వచ్చిన తరువాత స్వతంత్ర్య సంస్థానాలగా వ్యవహరిస్తున్న వాటిని స్వతంత్ర్య భారతదేశంలో కలిపి భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడంలో మహోన్నతమైన పాత్ర నిర్వర్తించాడని అందుకే అతనికి ఘనమైన నివాళులర్పిస్తూ ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామన్నారు. భారతీయులందరూ ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తించి మనం ఇందాక కుల మత భేదాలకు అతీతంగా ఐక్యతతో దీపావళి సందర్భంగా మన సంస్కృతిని ప్రతిభింబిస్తూ దుస్తులు ధరించి దీపాల రంగవల్లులతో చక్కగా అలంకరించి భారతీయ సంస్కృతిని చాటామని ఇందుకు కళాశాల అధ్యాపకులను, విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూన్నారన్నారు. మనం ఎక్కడున్నా మన సంస్కృతిని మరవరాదని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభింబించే విధంగా విద్యార్థినులు, విద్యార్థులు అధ్యాపకులు దుస్తులు ధరించి రావడం జరిగింది. ఈ సందర్భంగా వస్త్రధారణకు, రంగవల్లులకు సంబంధించి పోటీలు నిర్వహించడమైంది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, బాబు గురుమూర్తి, పాలరాజు, పరీషా, దేవదాస్ మల్లికార్జున, గోవర్ధన్, రఘు, లీలావతి, నాగమణి, ఎన్సిసి సీటిఓ జక్కల కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి.నారాయణ కోందరాములు, దొడ్డనాగప్ప, ఎన్‌సిసి క్యాడెంట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీరున్ల పాల్గొన్నారు.

జోనల్ లెవెల్ జూడో ఛాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

బెలుగుప్ప మండలం ఆనకనహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 29న నిర్వహించిన జోనల్ లెవెల్ జూడో ఛాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బంగారు పథకాలు సాధించారు. 40 కెజిల కేటగిరిలో రవితేజ, 9వ తరగతి బంగారు పతకము సాధించాడు. 50 కేజీల కేటగిరిలో సంజయ్ యాదవ్ 9వ తరగతి బంగారు పతకము సాధించాడు. 25 కెజిల కేటగిరిలో సందీప్ 8వ తరగతి బంగారు పతకం సాధించాడు. 30 కెజిల కేటగిరిలో కార్తిక్ 6వ తరగతి బంగారు పథకం సాధించాడు. నవంబర్ నెలలో అనంతపురం పట్టణంలోని ఆర్‌డిటి జూడో స్టేడియంలో నిర్వహించే జిల్లా స్థాయి అనంతపురం పట్టణంలోని ఆర్‌డిటి జూడో స్టేడియంలో నిర్వహించే జిల్లా స్థాయి జూడో లీగ్‌లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ చల్లా కిరన్‌చౌదరి తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాన్ని బట్టి ప్రధానోపాధ్యాయురాలు గాయత్రిభాయ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేడుకగా టిడిపి నేత దేవినేని అవినాష్ జన్మదిన వేడుకలు

-వేలాది మందికి అన్నా క్యాంటీన్‌లో ఉచితంగా అహారం

-ఉత్సాహంగా తెలుగుతమ్ముళ్లు కేక్ కట్ చేసి సంబరాలు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 30 ప్రభాతవార్త

అన్నా క్యాంటీన్ వద్ద టిడిపి నేత అవినాష్ జన్మదిన వేడుకలు

స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మేనల్లుడు, టిడిపి యువనేత దేవినేని అవినాష్ జన్మదిన వేడుకలను కళ్యాణదుర్గం పట్టణంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని ఎం.కొండాపురం గ్రామ టిడిపి నాయకుడు లాల్‌కృష్ణ అధ్వర్యంలో అన్నా క్యాంటీన్ దగ్గర 20 కిలోల కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మధ్యాహ్నం అన్నా క్యాంటీన్‌కు వచ్చే పేదలందరికీ ఉచితంగా హోళిగతో పాటు అహారపదార్థాలను ఉచితంగా అందజేసారు.సుమారు 1200 మంది పేదలకు అన్నదానం చేసారు. ఈ సందర్భంగా స్థానిక టీ సర్కిల్‌లో అవినాష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధిలో మేనమామ ఎమ్మెల్యే సురేంద్రబాబుకు తోడుగా నిలిచి తానుసైతమంటూ పనిచేస్తున్నారని, కాంట్రాక్టరుగా అయనకున్న అనుభవాన్ని కళ్యాణదుర్గం అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు.ఇటీవల కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో కూడా డ్రైనేజిల వ్యవస్థపై అధికారులతో కలసి పర్యటించి ఒక ప్రణాళిక రూపొందించారన్నారు.అంతేకాకుండా టిడిపి కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తానునన్నాంటూ భరోసా కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

టిటిడి మెంబర్‌గా ఎంపికైనందుకు హర్షం

అగళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు తిరుమల తిరుపతి దేవస్థానం మెంబర్‌గా ఎంపిక చేయడం పట్ల అగళి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అతని పనితీరును గుర్తించి టిటిడి మెంబర్‌గా ఎంపిక చేశారని ఎంఎస్.రాజు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని తెలుగుదేశంపార్టీ నాయకులు హర్షించారు. జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి జయరామ్, నాయకులు దొక్కలపల్లి శివకుమార్, డీలర్‌రాజన్న, కరియన్న,బసవరాజు, మాజీ ఎంపిపి లు నరసింహప్ప, బసవరాజు, షౌకతలి, టిపొడి రాజన్న, నారాయణప్ప, కెంచు యాదవ్, తిప్పేస్వామి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

డి. హిరేహాల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను, కూలీలను ఆదుకోవాలి

-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్. లోకేష్

డి.హీరేహాళ్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:

తహాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం మండల కార్యదర్శి ఎన్.లోకేష్

జిల్లాలో ఖరీఫ్ లో అతివృష్టి వల్ల రాయదుర్గం మండల వ్యాప్తంగా వివిధ పంటలు సాగుచేసి రైతంగం పూర్తిగా నష్టపోవడం జరిగిందని, ఈ రైతన్న ఆదుకునేందుకు డి.హిరేహాళ్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ అనిల్‌కుమార్‌కి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.లోకేష్ నాయకులతో కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎన్.లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వం పక్రటించిన కరువు మండలాల జాబితాలో మన జిల్లాలోని 31 మవడలాలకు గాను 7 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి ఆయా మండలాలలో పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా అదనపు పనిదినాలు కల్పించాలనా సిపిఎం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందని అన్నారు. ఈ ఖరీఫ్ లో సకాలంలో వర్షాలు రాక జిల్లాలోని 3 లక్షల ఎకరాల బీడుగా పెట్టారని, సాగు చేసిన పంపటలు వేరుశనగ, పత్తి, కంది, అముదం ఇతర పంటలు జూలై, సెప్టెంబర్ నెలలో వర్షాలు రాకపోవడంతో పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం స్పందించి జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, నష్టపరిహారం వెంటనే విడుదల చేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ ద్వారా అదనపు పనిదినాలు కల్పించి రూ.600తక్కువ కాకుండా వేతనం అమలయ్యేటట్టు చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలలో నాయకులు నాగరాజు, హనుమంతు, దాదాపీర్, రైతులు మల్లేష్, మాకాశి ఈరన్న, నాగేష్, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించి సంతాపం తెలిపిన వాల్మీకీ సంఘం సభ్యులు

డి.హీరేహాళ్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:

నివాళులర్పిస్తున్న వాల్మీకీ సంఘం ఉపాధ్యక్షుడు తదితరులు..

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ఆ సేవా సమితి న్యాయ సలహాదారులు రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులతో కలిసి నాయలక్ష్మి (60) భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. బుధవారం రాయదుర్గం పట్టణానికి చెందిన అజయ్ టైలర్ సతీమణీ అనారోగ్యంతో మంగళవారం బళ్ళారి విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న వాల్మీకి సేవా సమితి ఉపాధ్యక్షులు తమ పరివారంతో మృతురాలి స్వగృహం కు చేరుకుని నివాళులు అర్పించి ఆమె భర్త ఇతర కుటుంబ సభ్యులను పరాయర్శించి తమ ప్రగాఢ సంతాపాన్నివెలిబుచ్చారు. ఆయన వెంట ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు పైతోట సంజీవ, సిద్దలింగప్ప, తిప్పేస్వామి, బుల్లెట్ గోవింద, మిత్రుడు చిరు వ్యాపారి గాజుల భీమరాజులు తదితరులు పాల్గొన్నారు.

టపాసులతో జాగ్రత్త ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి

డి.హీరేహాళ్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:

అవగాహన కల్పిస్తున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి

మండలంలోని అన్ని గ్రామాలలో దీపావళి టపాసులు కాల్చేటప్పుడు ప్రమాదాలు జరగకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ పండుగ జరుపుకోవాలని డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి సూచించారు. రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ ఆదేశాల మేరకు దీపావళి పర్వదినమున టపాసులు కాల్చే సమయంలో జరిగే ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన ప్రజలకు వివరించారు. దీపావళి టపాసులు కాల్చే సమయంలో చిన్న చిన్న తప్పిదాలలు జీవితాన్ని చీకటిగా మార్చే ప్రమాదం ఉందన్నారు. టపాసులు వల్ల వచ్చే విషవాయువు వల్ల ఊపిరితిత్తులు, ఆస్తమా సమస్యలు వస్తాయన్నారు. టపాసులు నుంచి వచ్చే శబ్దం 100-200డిసిబుల్స్ వరకు ఉంటుందని, చెవి 50డిసిబుల్స్ శబ్దాన్ని వినగలుగుతుందని, టపాసుల శబ్దంకు శాశ్వత వినికిడి సమస్య వచ్చే ప్రమాదం ఉందన్నారు. చెవులకు రక్షణగా ఇయర్‌ప్లగ్స్ ఉపయోగించుకోవాలన్నారు. హాస్పిటల్స్ ప్రాంతాలలో టపాసులు కాల్చరాదన్నారు. టపాసులు కాల్చే సమయంలో కాళ్లకు చెప్పులు ధరించి, సమీపంలో బకెట్లలో నీటిని ఉంచుకోవాలన్నారు. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు ప్రమాదాలు జరగకుండా పక్కనే ఉండాలన్నారు. నేరుగా అగ్గిపుల్లలు వాడకుండా కొవ్వొత్తులు, అగరబత్తులు, సహాయంతో కాల్చాలన్నారు.

కుక్కల దాడిలో 10మేక పిల్లలు మృతి

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:

మృతి చెందిన మేక పిల్లలు

కుక్కల దాడిలో పదిమేక పిల్లలు మృతి చెందిన సంఘటన రాయదుర్గం మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితులు అందించిన వివరాల ప్రకారం స్థానిక బీసీ కాలనీ సమీపంలో జోగప్పగారి సిద్దప్పకు చెందిన మేకల మందలు ఉన్నాయి. మధ్యాహ్నం సమయంలో కుక్కలు మేక పిల్లలపై ధాడి చేయడంతో అక్కడిక్కడే 10మేక పిల్లలు మృతి చెందాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశాడు. తమకు న్యాయం చేయాలంటూ అధికారులను బాధితులు వేడుకుంటున్నారు.

ముదిగల్లులో పెద్ద ఎత్తున టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

కళ్యాణదుర్గం రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:


సభ్యత్వం నిర్వహిస్తున్న దృశ్యం

శానసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు మున్సిపాలిటి పరిధిలోని ముదిగల్లు గ్రామంలో 4,5వార్డుల నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మాజీ వైస్ ఛైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, బంద్రోతు మంజునాథ, పెద్ద మంజునాథ, వడ్డే రమేష్, యు.తిమ్మరాజు, కళ్యాణ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

బహుమతి అందచేస్తున్న ప్రిన్సిపాల్

హిందూపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త

పట్టణంలోని ఎన్ఎస్‌పిఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులు పోలీసుఅమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసుశాఖ నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో రెండింటిలోనూ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి ప్రశంసించారు. స్థానిక ఎన్ఎస్‌పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బికాం ప్రథమ సంవత్సరం చదువుతున్న మదీహా, సిరివల్లి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా కొనసాగుతూ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం కళాశాలకే గర్వకారణమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ జి.వెంకటేశులు, అధ్యాపకులు, డాక్టర్ ఇ.శ్రీధర్, డాక్టర్ ఎస్.శ్రీలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహులు, సిబ్బంది పాల్గొని విజేతలకు బహుమతులను అందించి ప్రశంసించారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

చిలమత్తూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యార్థులకు పెండింగ్‌లో వున్న ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని, జిఒ నెంబర్ 77ను రద్దు చేసి పిజి చదివే ప్రతి విద్యార్థికి స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్ మెంట్ మంజూరు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారని గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకం రద్దు చేసిందని నూతనంగా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పునఃప్రారంభిస్తామని రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. జరగబోయే క్యాబినెట్ సమావేశంలో జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని హాస్టల్ విద్యార్థులకు నిత్యావసరాల ధరలకు అనుగుణంగా మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచాలని జిఒ నెంబర్ 77ను రద్దు చేసి పిజి చదివే విద్యార్థికి ఫీజురీయింబర్స్‌మెంట్ వర్తింపచేసేలా చూడాలని అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం అమలు అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేస్తూ డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చిలమత్తూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు జగదీష్, సాయిరాం, సిఐటియు నాయకులు వెంకటేష్, రామచంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకులు నందీష్, యోగేష్, విజయ్, చరణ్, తేజ, రోహిత్‌రెడ్డి, కృష్ణకార్తీక్, ఇర్ఫాన్, జగన్, విద్యార్థులు పాల్గొన్నారు.

తారాజువ్వలా ఆకాశంలోకి దూసుకుపోయిన దీపావళి టపాసుల ధరలు

-దుకాణాల ముందు తప్ప చీకటిదారిలో వినియోగదారుల ఇక్కట్లు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో విక్రయిస్తున్న దీపావళి టపాసులు

దీపావళి టపాసుల ధరలు తారాజువ్వలా అకాశంలోకి దూసుకు పోతున్నాయని, వెయ్యి రూపాయలు వెచ్చించినా ఒకటి,రెండు వెరైటీలు తప్ప టపాసులు కొనలేని పరిస్థితుల్లో ఇంటిల్లిపాదికి టపాసులు కావాలంటే ఐదారు వేల రూపాయలు వెచ్చించాల్సిన దుస్థితిలో టపాసుల వినియోగదారులు ఇబ్బందలకు గురిఅవుతున్నట్లు పేర్కొంటున్నారు. ధరలను అదుపు చేసే యంత్రాంగం లేకపోవడంతో టపాసుల విక్రయాలు ఇష్టారాజ్యంగా సాగిస్తున్నట్లు ప్రజలు అరోపిస్తున్నారు. చిన్నపిల్లలు మారం చేస్తే వారి సరదా తీర్చడం కోసం తప్పదన్నట్లుగా తల్లితండ్రులు వేలల్లో వెచ్చించక తప్పడం లేదని అంటున్నారు. సాదారణంగా దీపావళి వచ్చిందంటే పిల్లలతోపాటు పెద్దలకుకూడా ఒకసరదా పండుగే.నరకాసుర వధ అనంతరం లోకంలో అవహించిన చీకటి తొలగిపోయి వెలుగులు విరజిమ్మేందుకే దీపావళి పండుగను అచరిస్తుంటారన్నది అరోక్తి, ఈ సందర్భంగా ప్రతి ఇంటిలోనూ పండుగతో పాటు టపాసులు పేల్చి సంబరాలు చేసుకోవడం పరిపాటి. దీపావళి వచ్చిందంటే ప్రధానంగా చిన్నపిల్లలు చిచ్చుబుడ్డీలు, సుర్‌సుర్ బాణాలు, భూ చక్రాలు, రాకెట్లు, వంకాయ బాంబులు ఇలా అనేక రకాల టపాసులను కాల్చుతూ చీకటిలో వెలుగుల సందడి చేస్తారు.ఈ సందర్భంగా టపాసులను సురక్షిత ప్రాంతంలో విక్రయించేందుకు అధికారులు ఉన్నత పాఠశాల అటమైదానాన్ని ఏర్పాటు చేయడంతో టపాసుల విక్రయదారులందరూ దుకాణాలు ఏర్పాటు చేసారు.అయితే ఈ దుకాణాలకు వచ్చే దారి టీకటిగా ఉండటంతో లక్షలుసంపాదించే టపాసుల వ్యాపారులు కనీసం దారికి వీధిలైట్లుకూడా వేయకపోవడమేమటని పట్టణప్రజలు విమర్శిస్తున్నారు. తల్లితండ్రులు చిన్న పిల్లలను తీసుకుని టపాసుల విక్రయ దుకాణాలకు వెళ్లాలంటే చీకటిలో సెల్‌ఫోన్ లైట్ వేసుకుని వెళ్లాల్సిన పరిస్థితి. ఏదైనా ప్రమాదాలు జరిగితే నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు లేవు. కనీసం తాగేందుకు నీరు కూడా లేవని ప్రజలు వాపోతున్నారు.సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని పురప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామాల్లో కులవివక్షత చూపితే కఠిన చర్యలు

-బోరంపల్లి ఎస్‌షికాలనీలో పౌర హక్కుల దినోత్సవ సమావేశం

కళ్యాణదుర్గం రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని బోరంపల్లి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో సర్పంచు శోభారాణి అధ్యక్షతన పౌహక్కుల మానిటర్ కమిటీ అధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న తహసిల్దార్ భాస్కర్ మాట్లాడుతూ చట్టం దృష్టిలో ప్రజలందరు సమానమేనని, గ్రామాల్లో ఎక్కడ వివక్షత చూపరాదని తెలిపారు.గ్రామంలో అందరు జీవించేహక్కును కల్గిఉంటారని ఎవరూ అవరోధాలు కల్గించకూడదన్నారు.ఈ సందర్భంగా విజిలెన్సు మానటరింగ్ కమటీ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లోని ఎస్.సి,ఎస్.టి వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని అక్కడిక్కడే పరిష్కనించేందుకే పౌరహక్కుల సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న బోరంపల్లి ఎస్‌సికాలనీకి చెందిన అంజినప్ప మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు ప్రక్కన ఉండే కట్టలు, మోరీలపై కూర్చుంటే అగ్రవర్ణాలవారు అభ్యంతరం తెలుపుతున్నారని అవేదన వ్యక్తం చేసారు. గ్రామంలో దళితులకు శ్మశాన సమస్య ఉందని మారుతేష్ తెలిపారు.ఎస్‌సి కాలనీలోకి వెళ్లేందుకు వీలులేకుండా దారికి అడ్డంగా వాహనాలు నిలుపుతున్నారని అరోపించారు.అ సమస్యలను అక్కడికక్కడే విచారించారు. అనంతరం మరికొంతమంది పొలం సమస్యలను వివరించారు. చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ నీలకంఠేశ్వర్,ఎంపిడిఓ రామచంద్ర,డిప్యూటీ తహసిల్దార్ శ్రీరాములు,మానిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్ గ్రామస్థులు పాల్గొన్నారు.

గుత్తికోటను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

గుత్తి, అక్టోబర్ 30 ప్రభాతవార్త


మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

గుత్తికోటను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆయన గుత్తికి విచ్చేసిన సందర్భంగా గుత్తి మండల సిపిఐ మండల కార్యదర్శి రామదాసు గుత్తికోట విషయాన్ని రామకృష్ణ దృష్టికి తీసుకొచ్చారు. వారు మాట్లాడుతూ గుత్తికోటను పర్యాటకకేంద్రంగా ప్రకటించాలని పెద్దఎత్తున ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గానీ పురావస్తుశాఖగానీ, పర్యాటక మంత్రులు గానీ దీని గురించి పట్టించుకోలేదన్నారు. ఎంతో ప్రాముఖ్యత చరిత్ర కలిగిన గుత్తికోటను వెంటనే పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండల కార్యదర్శి రాందాస్, పట్టణ కార్యదర్శి రాజుయాదవ్, గుంతకల్లు సిపిఐ నియోజకవర్గం సహాయ కార్యదర్శి రమేష్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ఉరివేసుకుని యువతి మృతి

బెలుగుప్ప, అక్టోబర్ 30 ప్రభాతవార్త

నవ్య (ఫైల్‌ఫోటో)

మండల పరిధిలో జీడిపల్లి గ్రామవాసి కమ్మనవ్య (22) బుధవారం రోజు ఇంటి లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిం ది. ఎస్ఐ శివ తెలిపిన వివరాల మేరకు.. యువతి అనంతపురంలోని శ్రీ చైతన్య కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ సంబంధిత ఫైథాన్‌ఫుల్‌స్టాక్ అనే కోర్సుపై హైదరాబాద్‌కు వెళ్లి ఆరు నెలలు శిక్షణ పూర్తి చేసుకుంది. హైదరాబాద్‌లో అన్ని ఇంటర్వ్యూలకు వెళ్లినా ఒక్కదానిలో కూడా సెలెక్ట్ కాకపోవడంతో యువతి మనస్థాపం చెంది క్షణికావేశంలో ఉరివేసుకుని మృతి చెందిందని యువతి తండ్రి కమ్మ రామాంజినేయులు ఫిర్యాదు చేసినట్లు తె లిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సివిల్ రైట్స్‌డే పాల్గొన్న తహశీల్దార్ ఆర్.,సుమతి

కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దారు సుమతి, సిబ్బంది

బ్రహ్మసముద్రం, అక్టోబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని చెఇమేపల్లి గ్రామంలో బ్రహ్మసముద్రం తహశీల్

03ATP30_03ATP30.qxd 30-10-2024 PM 11:16 Page 1

.ప్రతి కుటుంబానికి టిడిపి సభ్యత్వం

- క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి - సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు

పామిడి, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ప్రతి కుటుంబానికి టిడిపి సభ్యత్వం ఉండేలా చర్యలు చేపడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని ఆ పారీ టనేత ఆర్ఆర్.రమేష్, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, నగర పంచాయితీ మాజీ చైర్మన్ గౌస్‌పీరా, మాజీ ఎంపిటిసి సభ్యులు జింకల సంజీవ కుమార్ పేర్కొన్నారు.

టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు ఆ పార్టీ ఇన్ చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయితీ 3, 4వ వార్డుల్లో బుధవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టిడిపి శాశ్వత సభ్యత్వం రూ.లక్ష కాగా రూ.100తో సాధారణ సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో రూ.2లక్ష లు ఉన్న భీమా ప్రస్తుతం 5 లక్షలకు పెంచిన అధినేత చంద్రబాబు నాయు డు, యువనేత లోకేష్ కార్యక ర్తల అభ్యున్నతే ధ్యేయంగా ము ందుకెళ్తున్నామని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సాధిస్తున్న ప్రగతికి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉం దన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కార్యకర్తలు ఒక ఉద్యమంలా చేపట్టాలని గుమ్మనూరు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు బొమ్మా మోహ న్, వడ్డే శివ, కాయల మహేష్, పసుల శ్రీరామ్‌లు, కరూరు శివశంకర్, ఓబుళకృష్ణ, డీలర్ వెంకటేష్, ప్రతాప్‌యా దవ్, పురుషోత్తం, తిమ్మప్ప, సర్వేష్, ఓబుళేసు, ఆవుల శివ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్న ఆ పార్టీ శ్రేణులు

క్యాట్ మొదటి రౌండ్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

సెప్టెంబర్ నెలలో నిర్వహించిన క్యాట్ మొదటి లెవెల్ పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు విజయదుందుభి మోగించారని శ్రీచైతన్య విద్యా సంస్థల ఏజిఎం శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విజయోత్సవ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏజిఎం శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. సెప్టెంబర్ నెలలో నిర్వహించిన క్యాట్ మొదటి రౌండ్ పరీక్షలకు ఉమ్మడి అనంపతురం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి శ్రీ చైతన్య విద్యా సంస్థల నుంచి 4250 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, అందులో నుంచి 40 శాతం అనగా 1700 మంది విద్యార్థులు రెండవ లెవెల్‌కు అర్హత సాధించి రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమస్థానంలో నిలిపారని అన్నారు. అకుంఠిత దీక్ష, కృషి, పట్టుదల, నాణ్యమైనటువంటి మెటీరియల్ అందిం చడం వలన, అత్యంత నైపుణ్యం కలిగి నటువంటి ఉపాధ్యాయుల పర్య వేక్షణ, శిక్షణల వలన విద్యా ర్థులు ఇంతటి ఘన విజయాన్ని సాధజం చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వ నాథ్, సమీనా ఖాన్, తబస్సు మ్, వెంకటేష్, సతీష్, మురళీ, పర్వీన్‌భాను, నేత్రావతి, శాంత, శ్రీదేవి, కరీం, కోఆర్డినేటర్స్ రా ధాకృష్ణ, తిరుమలేష, నాగభూషణ, ఇర్షాద్, ఆ బ్రాంచ్‌ల డీన్‌లు, ఉపా ధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

సాయివిజ్ఞాన్‌లో కాలుష్య రహిత దీపావళి సంబరాలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో దీపావళి సంబరాలు జరిగాయి. ఇందులో పాఠశాల డైరెక్టర్లు ఎంపి శ్రీనివాసులు, సి.కరుణా కర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్యరామ్ పాల్గొన్నారు. అలాగ దీపావళి ఎందుకు జరుపుకుంటారు అని స్పష్టంగా వివరించారు. చెతుర్దశి రోజు నరకాసురుడ్ని చంపడం, అమావాస్యరోజు పండుగ జరుపుకోవడం అని మొదలైన విషయాలు తెలుసుకున్నారు. దీపావళి పండుగ నూతన వెలుగులు తీసుకొచ్చే గొప్ప పండుగ. దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం. దీపావళి టపాసులతోనే కాదు, మన పిల్లలతో సంతోషంగా జరుపుకునే పండుగ. అలా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఆనందంగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా పిల్లలు సత్య భామ కృష్ణుడిగా, సీతారాములుగా అలంకరించుకొని అలరించారు. ఇక పూజలు చేసి తీర్థ ప్రసాదాలతో ముగించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొనే తల్లిదండ్రులు తమ పిల్లలకి మంచి చదువుతో పాటు పండుగల ప్రత్యేకత గురించి తెలిపినందుకు ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

కాలుష్య రహిత దీపావళిని జరుపుకుంటున్న సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు

నారాయణ పాఠశాలలో ఘనంగా దీపావళి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

స్థానిక రామ్‌నగర్‌లోని నారాయణపాఠశాలలో ముందస్తు దీపావళి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పిల్లలందరూ సంప్రదాయ దుస్తులలో పాఠశాలకు వచ్చారు. ఏజిఎం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. చెడుపై విజయం సాధించిన కారణంగా దీపావళి పండుగను జరుపుకుంటారు అని చెప్పారు. ప్రిన్సిపాల్ హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సత్యభామ నరకాసురుడిని వధించి ప్రజలకు ఆనందాన్ని కలిగించిన కారణంగా దీపావళి పండుగను జరుపు కుంటున్నారన్నారు. దీపావళి అంటే దీపాల వరుస అని చెప్పారు. పిల్లలందరూ రకరకాల టపాకాయలను ఆనందోత్సహాలతో కాల్చారు. మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ హనుమంతరెడ్డి, ఏఓ నయాజ్ అహ్మద్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎపిఎస్ఆర్‌టిసిలో అప్రెంటిస్ చేయటకు అవకాశం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఎపిఎస్ ఆర్‌టిసి అనంతపురంలో అప్రెంటిస్ చేయటానికి ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి నవంబర్ 5 నుంచి 19 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. మెకానిక్ డీజిల్-38, మోటర్‌మెకానిక్ వెహికల్-5, ఎలక్ట్రీషియన్-5, వెల్డర్-2 పెయింటర్-1, ఫిట్టర్-1, డ్రాఫ్ట్‌మెన్ సివిల్-1 మొత్తం 53 ఆన్లఐన్ ద్వారా అప్రెంటీస్‌షిప్ రిజిస్ట్రేషన్ కొరకు అవసరమైన సర్టిఫికెట్స్ 10వ తరగతి, ఐటిఐ ఎన్‌టిసి, ఐటిఐ మార్క్ మెమో, ఆధార్ కార్డులో పేరు, తండ్రి పేరు పుట్టిన తేదీ ఎస్ఎస్‌సి మార్క్స్ మెమోలో ఉన్నట్లుగా ఉండాలి అట్లు లేని యెడల మీ యొక్క ఆధార్‌ను అప్‌డేట్‌ను చేయించుకోవలెనని, ఫోటోలు, పాన్‌కార్డు, బ్యాంక్‌పాస్ బుక్‌లో అకౌంట్‌కి ఆధార్ లింకై ఉండవలెను, క్యాస్ట్ సర్టిపికెట్, ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి సద్వినియోగం చేసుకోవాలని విన్నవించారు. ఇతర వివరాకలు ప్రభుత్వ బాలుర ఐటిఐ ప్రిన్సిపాల్ సి.రామమూర్తి తెలిపారు.

అర్హులందరికీ దీపం ఉచిత సిలిండర్లు పంపిణీ

- తహశీల్దారు సాకే బ్రహ్మయ్య

శింగనమల, అక్టోబర్ 30 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ దీపం-2 పథకం కింద ఉచిత సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు తహశీల్దారు సాకే బ్రహ్మయ్య తెలిపారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ నవంబర్ 1వ తేది శుక్రవారం మండల కేంద్రంలోని తహ శీల్దారు కార్యాలయం వద్ద ఉదయం 11 :00 గంటలకు ప్రజా ప్రతినిధుల సమక్షంలో దీపం పథకం ఉచిత సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకానికి అర్హులైన వారు తెల్లరేషన్‌కార్డు ఉండి, ఆధార్‌కార్డు, ఆధార్‌కార్డుకు గ్యాస్ కనెక్షన్ లింక్ అయిన వారు అర్హులని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి చంద్రకళ, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారు సాకే బ్రహ్మయ్య

నూతన డిఈఓకి ఎపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ శుభాకాంక్షలు

నూతన డిఈఓను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

నూతనంగా విధుల్లో చేరిన అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్‌బాబుకి ఏపి టిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో రాయల్ వెంకటేష్, జిల్లా అధ్యక్షులు సయ్యద్ సిరాజు ద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహులు, రాష్ట్ర పూర్వ కార్యదర్శి, ఇతర జిల్లా కమిటీ సభ్యులు రాష్ట్ర కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు డిఈ ఓతో మాట్లాడుతూ.. జిల్లాలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అపరిస్కృ త సమస్యలను పరిష్కరించాలని ముఖ్యంగా 2002 డిఎస్సీ తర్వాత ఎస్‌జిటి, పాఠశాల సహాయకుల రెగ్యులరైజేషన్ అలాగే రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందని దీనిని సత్వరమే పరిష్కరించానలి మెడికల్ రీయెంబర్స్‌మెంట్ బిల్లులు పిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు అలాగు ఉండిపోయాయన్నారు. కావున వెంటనే సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్‌కుమార్, కార్యదర్శి ఓబులేసు, ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.వన్నూ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దావర్ వలి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, జిల్లా నాయకులు రామకృష్ణ, రంగనాయకులు అడవి రాజు, హనుమంతు, ఈశ్వరయ్య, లక్ష్మినారాయణ, తిప్పేస్వామి, సతీష్, ఖలీముల్లా, రామ్మూర్తి టి.ఫకృద్దీన్, పేరులో పని చేసే రాణి హరిహరనాథ్, అర్షద్, హుస్సేన్, ఫకృద్దీన్, ఇమ్దాన్ ఉల్లా సుహేల్, నసురుల్లా, మన్సూర్ అలీ, ఆరిఫుల్లా తదితరులు పాల్గొన్నారు.

.డిఎస్సీ అభ్యర్థులకు సమాన న్యాయం జరగాలంటే ఆన్‌లైన్‌లో నిర్వహించాలి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

.డిఎస్సీ అభ్యర్థులకు సమాన న్యాయం జరగాలంటే ఆన్‌లైన్‌లో పరీక్షను నిర్వహించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కు యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయి మెంట్ అండ్ వెల్ఫేర్ అసో షియేషన్ అధ్యక్షుడు, హిందీ సేవా సదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకుని విడుదల చేసిన డిఎస్సీ పరీక్షను ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తే డిఎస్సీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. ఆన్లఐన్‌లో అభ్యర్థులకు ఒక్కసారే నిర్వ హించలేరు కాబట్టి వేరు వేరు ప్రశ్న పత్రాలు రావడం జరుగుతుందన్నారు.

ఎస్.గైబువల్లి

సౌత్ జోన్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన యస్వీ డిగ్రీ పిజి కళాశాల విద్యార్థి ఎం.నవీన్

ఎంపికైన విద్యార్థితో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఈ నెల 17 తేదీ నుంచి 19వ ఎస్కేయూ ఇంటర్ కళాశాల బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో యస్ యస్‌బిఎన్ కళాశాలలో జరిగిన వాటిలో నైపుణ్యం కనబర్చిన విద్యార్థి ఎం.నవీన్ సౌత్‌జోన్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. నవంబర్ 1 నుంచి 5వ తేది వరకు జరిగే బెంగుళూరు లోని క్రిస్టు యూనివర్సిటీ వేదికగా జరిగే అంతర్ వర్సిటీ సైత్‌జోన్ బాస్కెట్ బాల్ పోటీలలో ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వి.ప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు, ఎఓ శ్రీనాథ్, వ్యాయామ అధ్యాపకులు యం.శ్రీనివాసులునాయక్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు ఎంపికైన విద్యార్థిని అభినందించారు.

నేడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

- ఎంపిడిఓ నిర్మలాకుమారి

.శింగనమల, అక్టోబర్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 9:00 గంటలకు సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ నిర్మలాకుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని ఎంపిపి, ఎంపిటిసిలు, జడ్పిటిసి, కోఆప్షన్ మెంబర్; గ్రామ సర్పంచులు, గ్రామీణ ఉపాధిహామీ సిబ్బంది, ఉద్యోగులందరూ హాజరు కావాలని ఆమె తెలిపారు. అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించాలని ఆమె తెలిపారు.

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్‌కి నివాళులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ హై భాంత్, నెహ్రూ యువ కేంద్ర అనంతపురం ఆధ్వ ర్యంలో స్థానిక నెహ్రూ యువ కేంద్ర మీటింగ్ హాల్‌లో జాతీయ ఐక్య దినోత్సవంను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధి బిసాటి భరత్, రాష్ట్ర పతి అవార్డు గ్రహీత రెడ్ పిఆర్ఓ బిసాటి జీవన్‌కుమార్, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ గరుగు బాలాజీ, యూత్ సర్వీసెస్ మేనేజర్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారత తొలి హోం మంత్రి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశంను ఏకం చేయడానికి 565 సంస్థానాలను ఏకం చేసిన ఘనత కేవలం సర్దార్ వల్లభాయ్ పటేల్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోషియేషన్ సభ్యులు వై.పవన్, అభిలాష్, ఆఫీస్ సిబ్బంది రూబిఖాన్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

జిల్లా అంతటిని కరువుగా ప్రకటించాలి

- సహాయక చర్యలు చేపట్టాలి - డి.జగదీష్ డిమాండ్

అనంతపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

ప్రస్తుతం ఖరీఫ్‌లో జిల్లా అంతటా కరువు నెలకొందని రైతులకు పెట్టిన పెట్టుబడులు రాలేని పరిస్థితి ఏర్పడింటే కేవలం 7 మండలాలు మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం అన్యాయం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పేర్కొన్నారు. బుధవారం సిపిఐ జిల్లా సమాయ కార్యదర్శి సి.మల్లికార్జున అధ్యక్షత జిల్లా కార్యవర్గ సమావేశం నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు అప్పులు చేసి ఖరీఫ్ పంట నెలకొల్పితే సకాలంలో వర్షాలు పడక మొత్తం పంట కోల్పోవడం జరిగితే రాష్ట్ర ప్రభుత్వం ఏడు మండలాలను ప్రకటించడానికి జగదీష్ తప్పు పట్టారు. అరకొర పంట ఒడుపు కోనేటప్పుడు వచ్చిన వర్షానికి రైతులు మరింత నష్టపోయారన్నారు. జిల్లా అంతటా కరువు ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని జగదీష్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. జిల్లాలో ఏర్పడిన కరువు వాస్తవాన్ని అధికారులు గ్రహించ కుండా జిల్లాలోని ఏడు మండలాలనే ప్రకటించడం వాటిని సరిదిద్ది వరకు మన పోరాటం ఉండాలన్నారు. ప్రభు త్వంపై ఒత్తిడి తెచ్చేటువంటి పోరాటం చేయాలని ఆయన సిపిఐ శ్రేణులను కోరారు. అదే విధంగా పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం, భీమా సకాలంలో అందిం చాలనే ప్రధాన డిమాండ్‌గా ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శిలు నారాయణ స్వామి, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజా సంక్షేమ పథకాల అమలు, ఉపాధిహామీ పథకం పని దినాలు పెంచే విషయంపై కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, శాంతి భద్రతలు తదితర అంశా లపై కార్యవర్గ సమావేశంలో చర్చించారు. ఈ సమావే శంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.రాజారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమ య్య, శ్రీరాములు, టి.నారాయ ణస్వామి, పద్మావతి, వీరబద్రస్వామి, నాగార్జు న, సంతోష్‌కుమార్, రాజేష్‌గౌడ్, చిరంజీవి, పెద్దన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్లయ్యస్వామిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్

పంటల భీమా రైతుకు ధీమా - జిల్లా వ్యవసాయశాఖ అదికారి ఉమామహేశ్వరమ్మ

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 30 ప్రభాతవార్త

పంటల భీమాతో రైతులకు దీమా అని జిల్లా వ్యవసాయశాఖ అదికారి ఉమామహేశ్వరమ్మ అన్నారు. బుదవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామంలో జరిగిన పోలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ రబిలో పండించే పంటలకు రైతులే భీమా చెల్లించవలేనని బ్యాంకులద్వారా రుణం తీసుకున్న రైతుల యొక్క భీమాను బ్యాంకువారే ప్రీమియంను ఇన్సూరెన్సు కంపెనీ వారికి చెల్లించేదరిని తెలియజేశారు. ప్రదానమంత్రి ఫసల్ భీమా యోజన కింద పప్పుశనగ, వరి, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ పంటలకు వాతావరణ భీమా కింద టమాటోకు ఇన్సూరెన్సు వర్తిసుంది అని తెలియజే శారు. పప్పుశనగ గ్రామ యూనిట్‌గా వరి, జొన్న, మొక్కజొన్న ,వేరుశనగ మండల యూనిట్‌గా టమోటోకు మండల యూనిట్‌గా తీసుకుంటారు. పప్పు శనగకు హెక్టారుకి రూ,1125, వరికి హెక్టారికి1575, జొన్నకు 788, మొక్కజొన్నకు 1313, వేరుశనగకు 1200 చెల్లించవలసి ఉంటుంది. టమాటోకు 1..5% ప్రీమియం హెక్టార్‌కు రూ.4000 చెల్లించవలసిందిగా తెలియ జేశా రు. ఈ కార్యక్రమంలో జిల్లా సూక్ష్మ నీటి పారుదలశాఖ అధికారి రఘు నాథ్‌రెడ్డి మాట్లడుతూ రైతుల ందరు సబ్సిడి డ్రిప్ స్ప్రింక్లర్స్‌ను సద్వినియోగం చేసు కోవాల న్నారు. శాస్త్రవేత్త భార్గవి మాట్లడుతూ రైతులందరు నీటిని పొదుపుగా వాడాలని ఆరుతడి పంటలను సాగుచేసుకోవాలన్నారు. మట్టిని పరీక్షించుకొని ఎరువు లను వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అదికారి శైలజ, వ్యవ సాయాదికారి శ్యాంసుందర్‌రెడ్డి, ఉద్యాన సహాయకుడు నరేంద్ర, పట్టుశాఖ సహాయకుడు ఓబుళరెడ్డి, ప్రకృతి వ్యవసా యవిభాగం సహాయకులు రాజేశ్వరి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయాదికారి ఉమామహేశ్వరమ్మ

అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం

ఆత్మకూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో జిల్లా డివిజనల్ పంచాయితీ అధికారి సుమన జయంతి, ఎంపిడిఓ లక్ష్మినరసింహ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపిఓ సుమన జయంతి ఉపాధి హామీ పథకం, హౌసింగ్, గ్రామ పారిశుద్ధ్యం, గ్రామ పరిపాలన, అభివృద్ధి పల్లె పండుగ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మండ లంలోని గ్రామాభివృద్ధి కోసం దాదాపు 5 కోట్లు రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఆ నిధులతో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, ఫారం పాండ్స్, పండ్లుతోటల పెంపకం, గోకులం షెడ్స్ మొదలగు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో మొదలుపెట్టిన పనులు డిసెంబర్ నెలలో తప్పని సరిగా పూర్తి చేయించే భాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. పూర్తి అయిన పనులను సంక్రాంతి పండుగకు ప్రారంభోత్సవాలు చేసేలా పనులు ముమ్మరంగా చేపట్టాలని అధికారులను అదేశించారు. ఉపాధి హామీ పథకంగా ద్వారా రెండు వందల రోజులుల్లో పూర్తి చేయవలసిన పనులను గ్రామ పంచాయితీ వారిగా నిర్దేశించి, ఆ పనులను త్వరగతిన పూర్తి చేయుటకు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించా లన్నా రు. ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం ద్వారా కల్పిచే ఉపాధి పనులు నూరు రోజులు పని కలించాలని, ఎస్‌టి ,ఎస్సీ కుటుంబాలకు తప్పని సరిగా నూరు రోజులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ ద్వారా పండ్లు తో టలు ,ఇంకుడు గుంతలు, పశు వుల షెడ్స్‌ల గురి ంచి ప్రజలతో చర్చించి వీలైనన్ని కార్యక్రమాలు చేపట్లాల న్నారు. గ్రామాల్లో తాగునీరు ,పారిశుభ్రత, నీటి ట్యాంక్ శుభ్రం చేయడం క్లోరినేషన్ చేయడం, తాగునీరు సమస్యలు గ్రామాల్లో లేకుండా చూసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మినరసింహ, ఈఓఆర్డీ కామక్షి, ఏఈ హౌసింగ్ జమీల్ భాషా, ఈసీ భాస్కర్, ఏపిఓ సుజాత, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గనార్రు.

సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన డిపిఓ సుమన జయంతి

అనుమతి లేకుండా టపాసులు అమ్మితే చర్యలు తీసుకుంటాం

కూడేరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కూడేరు పోలీసులు పర్యటించి ప్రభుత్వం నుంచి అనుమతి లేనిదే దీపావళి పండుగ సందర్భంగా టపాసులు విక్రయించ రాదని దుకాణాదారులకు సూచించారు. అలాగే సిఐ శివరాముడు ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో ప్రభుత్వ అనుమతి పొంది దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన బాణా సంచా విక్రయ దుకాణాలను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని టపాసుల రవాణా యజమా నులకు పలు సూచనలు తెలియజేశారు. బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసినటువంటి ప్రాంతాలను క్షే త్రస్థాయిలో పరిశీలన చేసి బాణస ంచా దుకాణాలకు రెవెన్యూ వారి ద్వారా ఇచ్చినటువంటి లైసెన్సులను అగ్నిమాపక నిరోధక సామాగ్రిని, ఇసుక నీటి డ్రమ్ములు, ఏర్పాటు చేసు కున్నారా లేదా అన్న వాటిపై పరిశీలన చేశారు. జన సంచారం ఉన్న రోడ్లపై బాణా సంచాను కాలిస్తే అటువంటి వారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయ న్నారు. బాణాసంచాదుకాణాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం వారు సూచించిన నిబంధ నలను తప్పక పాటించాలని వారు సూచించారు.

టపాసుల విక్రయదుకాణాన్ని పరిశీలిస్తున్న సిఐ శివరాముడు

ఆత్మకూరును కరువు మండలంగా ప్రకటించక పోవడం అన్యాయం

ఆత్మకూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో ఆత్మకూరు మండలం లేకపోవడం అన్యాయమని రైతుల స్థితిగతులు ఇక్కడ పంటలు పండే విధానాన్ని మరో మారు పరిశీలించి ఆత్మకూరును కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని సిపిఐ పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో సిపిఐ

04ATP30_04ATP30.qxd 30-10-2024 PM 11:12 Page 1

ఎస్సి, ఎస్టిల నివాస ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలను కల్పించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఎస్సి, ఎస్టిల నివాస ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాంఘిక, గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్‌సిలకు, 5.53 శాతం ఎస్‌టిలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మెప్మా శాఖ పరిధిలో బ్యాంకు లింకేజికి సంబంధించి ఎస్‌సి, ఎస్‌టిలకు మరింత లబ్ది చేకూర్చాలని పిఎం స్వానిధి కింద మరింత దృష్టి సారించి రుణాల మంజూరులో లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు ఎవరు బడి బయట వుండకుండా బడిలో వుండేలా చూడాలన్నారు. ఉద్యానశాఖ కింద పథకాల లబ్ది చేకూరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు అందించాల్సిన పథకాల లబ్ది వంద శాతం అందించాలని వచ్చే మార్చి 31వతేదీ నాటికి పూర్తి లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రతి రెండు నెలలకు కూడా పథకాలు అమలు పురోగతిలో ఎస్‌సి, ఎస్‌టిలకు అందించాల్సిన లబ్ది తప్పనిసరిగా అందించాలన్నారు. రూర్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల నియామకాలను చేపట్టాలని ప్రభుత్వ నిబంధనలను ఆయా శాఖల్లో స్పష్టంగా అమలు చేయాలన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎస్‌సి కార్పోరేషన్ ఈడి, జిల్లా సిరికల్చర్ అధికారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పట్టు పరిశ్రమ షెడ్ల నిర్మాణ లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. హౌసింగ్ కింద ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు స్వయం సహాయక సంఘాలతో వున్న ఎస్‌సి, ఎస్‌టి లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయాలని, రుణాలు మంజూరు చేసి లక్ష్యాలను చేరుకునేందుకు వేగంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లా పరిషత్ నుండి ఎస్‌సి, ఎస్‌టి లబ్దిదారులకు రావాల్సిన నిధులు అందించాలని, ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు పాఠశాలలు, హాస్టళ్లలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి హాబిటేషన్‌లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, సిసి రోడ్లు, బిటి రోడ్లు, ఇళ్ల నిర్మాణం, కుళాయిల ఏర్పాటు , అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నవంబర్ 1న పెన్షన్ల పంపిణీ సజావుగా చేపట్టాలని, పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా టాప్ త్రీలో వుండాలన్నారు. పెన్షన్ల పంపిణీపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని డిఆర్‌డిఎ పిడిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలోఓ ఎఫ్‌పి షాపులను పరిశీలన చేయాలని డిఎస్‌ఒకు సూచించారు. ఈ సమావేశంలో బిసి వెల్ఫేర్ డిడి ఖుష్సూకొఠారి, డిటిడబ్ల్యుఒ రామాంజినేయులు, జెడ్‌పి సిఇఒ వెంకట సుబ్బయ్య, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య, సిపిఒ అశోక్‌కుమార్, డిపిఒ నాగరాజునాయుడు, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ సంపత్‌కుమార్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఇ విశ్వనాథరెడ్డి, డ్వామా పిడి సలీంబాషా, ఫిషరీస్ డిడి శ్రీనివాస్‌నాయక్, డిసిఒ అరుణకుమార్, వికలాంగుల సంక్షేమశాఖ ఏడి రసూల్, డిఈఒ ప్రసాద్‌బాబు, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, సంబంధితశాఖల అధికారులు, మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

హాజరైన అధికారులు

అధికారుల పేరు చెప్పి పైసా వసూల్..!

- బాణసంచా దుకాణాల అధ్యక్షుని నిర్వాకం - 12 షాపులకు రూ.7 లక్షలు వసూలు చేసినట్లు సమాచారం - ఇన్వాయిస్ లేకుండా చిత్తుకాగితాలపై బిల్లులు

గుంతకల్లు, అక్టోబర్ 30 ప్రభాతవార్త

అంతా నేను చూసుకుంటా అంటూ బాణసంచా దుకాణాల అసోసియేషన్ అధ్యక్షునిగా చెలామని అవుతున్న ఓ వ్యక్తి అధికారుల పేరు చెప్పి డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది పట్టణంలో 12 బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేశారు. ఒక్కొక్క దుకాణదారుని నుండి 60 వేల రూపాయల చొప్పున వసూలు చేసినట్లు సమాచారం. అగ్నిమాపక, రెవెన్యూ, వాణిజ్యపన్నులశాఖ, పోలీసులు, తూనికలు కొలతల అధికారులకు డబ్బులు ముట్టచెప్పాలంటూ వసూలుకు పాల్పడినట్లు సమాచారం. స్థానిక రైల్వే గ్రౌండ్‌లో దుకాణాల ఏర్పాటుకు 2.50 లక్షలు, విద్యుత్ సౌకర్యం కొరకు 1.50 లక్షలు, ఇసుక, తదితర వాటికి 50 వేలు అవుతుందని చెప్పినట్లు తెలిసింది. ఆయన చెప్పిన లెక్క ప్రకారం 4 లక్షలు పక్కన పెడితే మిగిలిన 2 నుండి 3 లక్షలు ఏమైనట్లు ఎక్కడికి వెళ్లినట్లో ఆయన చెప్పాలి. ఈ తంతు ప్రతి ఏటా జరుగుతున్నా ప్రశ్నించేవారు మాత్రం వుండరు. అంతేకాకుండా అధ్యక్షుని హోదాలో ప్రతిసారి ఆయనకు 1వ నెంబర్ షాపు దక్కాల్సిందే. ఇది ఆయన అమలు చేసుకుంటున్న సొంత రూల్. మిగిలిన వారికి మాత్రం లాటరీ ద్వారా షాపులు కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం టపాసులు విక్రయించేటప్పుడు కొనుగోలుదారులకు ఇన్వాయిస్ ఇవ్వాల్సి వుంటుంది. అంతేకాకుండా తయారీ తేదీ, చిరునామా, గరిష్ట పన్ను లతో కలిసి ధర తదితర నిబంధనలు ఏవి వుండవు. చిత్తుకాగితాలపై బిల్లులు వేస్తూ ఇష్టానుసారంగా వసూలు చేసుకుంటున్నారు. ఈ తతంగం సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోలేదన్న బహిరంగ ఆరోపణలు వున్నాయి. కొంత మంది అధికారులు మామూళ్లు తీసుకున్నట్లు తెలుస్తోంది. అధికారుల తీరుతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఇలాంటి వ్యవహారాలు పునరావృతం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



చిత్తు కాగితంపై బిల్లులు వేసిన దృశ్యం

ప్రభుత్వాలతో సమానంగా ఆర్డీటి సేవలు చేస్తోంది..

అంగన్‌వాడీ కేంద్రంను ప్రారంభించిన కలెక్టర్ డాక్టర్ వి,వినోద్‌కుమార్

ఆత్మకూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఆత్మకూరు మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో ఆర్డీటి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి,వినోద్‌కుమార్ ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌తో పాటు రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత కుమారుడు పరిటాల శ్రీరాం, ఆర్డీటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచూఫెర్రర్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి,వినోద్‌కుమార్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరాం, ఆర్డీటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచూ ఫెర్రర్ అంగన్‌వాడీ కేంద్రంలో శిలాఫలకాన్ని ఆవిష్కారించిన అనంతరం నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఆర్డీటి సంస్థ 21 లక్షలతో నూతనంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించారన్నారు. అ త్యాధునిక భవనం, కాంపౌండ్‌వాలు నిర్మాణం, చుట్టూ మొక్కల పెంపకం, గోడలపై తల్లిబిడ్డలు తీసుకోవల్సిన జాగ్రతలు , ఆహారపు అలవాట్లు సంబంధించిన చిత్రాలు వేయడం జరిగిందన్నారు. చిన్నారులు, గర్భవతులు అంగన్‌వాడీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరాం మాట్లాడుతూ ప్రభుత్వాలతో సమానంగా ఆర్డీటి సంస్థ ప్రజలకు సేవచేస్తుంద న్నారు. విద్య, వైద్యం, తాగునీరు, ఇల్లు, వ్యవసాయానికి ప్రోత్సహాకాలు వంటివి ఎన్నో కార్యక్రమాలు చేస్తుందన్నారు. జిల్లా ప్రజలను ఆర్డీటి సంస్థ తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నారని శ్రీరాం కొనియా డారు. జిల్లా ప్రజలు ఆర్డీటి సంస్థను దైవంగా భావిస్తారని, ప్రస్తుతం అంగన్‌వాడీ భవనాలును దేశంలో ఎక్కడా లేని విధంగా నిర్మిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఇంకా ఏమైనా కార్యక్రమాలు చేపట్టేందుకు మావంతుగా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్డీటి సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మంచూఫెర్రర్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు, పిల్లల పాత్ర చాలా కీలకమైందని, అందుకే వారికి అన్ని విధాలుగా ఈ అంగన్‌వాడీ భవనాలు నిర్మించినట్లు చెప్పారు. ఇప్పటికే జిల్లాలో 21 మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించామని, ఇంకా అవసర మైతే నిర్మిస్తామని, ఇంకా అవసరమైతే ఏమైనా మెరుగైనా మార్పులు కూడా తీసుకొ స్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే వాటిని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ స్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పి,డి శ్రీదేవి, డిపిఓనాగరాజు నాయుడు, డిఎల్డిఓ లలితాబాయి, సర్పంచ్ ఎర్రిస్వామి, ఎంపిడిఓ లక్ష్మినరసింహ, తహశీల్దార్ లక్ష్మినాయక్, సిడిపిఓ ధనలక్ష్మి, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, కన్వీనర్ శ్రీనివాసులు, వాల్మీకి రాప్తాడు నియోజకసాధికార కమిటీ అధ్యక్షులు కందుల ఓబుళపతి, ఆత్మకూరు హైస్కూల్ విద్యా కమిటీ చైర్మెన్ మండల బొమ్మయ్య, మండల తెదేపా నాయకులు రామదాసు, అక్కులప్ప, పూల ఓబుళపతి, బాబా, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ వినోద్‌కుమార్,టిడిపి నాయకులు పరిటాల శ్రీరాం

సమావేశం మాట్లాడుతున్న ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరాం

.రెండు రోజుల్లోమీ ముందుకు వస్తా..

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల అక్టోబర్ 30 ప్రభాతవార్త

గత కొద్దిరోజుల క్రితం నాకు తీవ్ర జ్వరం, ఫ్లూ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురైనట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. బుధవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. జ్వరం కారణంగా వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటున్నట్లు నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్నట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. కొద్దిమంది చేస్తున్న అసత్య ప్రచారాలను ఆమె ఖండించారు. వీలైనంత త్వరగా ఆరోగ్యాన్ని కుదుట పర్చుకుని అందరికీ అందుబాటులోకి వస్తానని తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ప్రజా కార్యక్రమాలకు సేవలకు ఎటువంటి అంతరాయం ఉండదని ఆమె తెలిపారు. మీ ప్రేమ ఆశీస్సులతో మేము త్వరగా కోలుకుని రెండు మూడు రోజుల్లో మీ ముందుకు వస్తానని ఆమె తెలిపారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

తిరుమల తిరుపతి బోర్డు సభ్యులుగా ఎంఎస్.రాజు

మడకశిర అక్టోబర్ 30 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు 24 మంది సభ్యులతో పాలకమండలిని ప్రకటిం చింది. అందులో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు చోటు లభించింది. తిరుమల తిరుపతి బోర్డు సభ్యులుగా ఎంఎస్.రాజు నియమితులయ్యారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు శుభాకాంక్షలు తెలియజేసి శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి బిజేపి కిసాన్ మోర్చ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ మరియు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమా నులు కూటమి సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేశారు.

ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

బాధిత కుటుంబానికి భరోసా

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయ మందిస్తున్న శ్రీ సుభద ప్రతినిధులు

మృతుడు బాల సముద్రుడు (ఫైల్)

యాడికి (తాడిపత్రి), అక్టోబరు 30, ప్రభాతవార్తః తమ సంస్థకు కాపలా కాస్తూ సేవలందించిన వ్యక్తి హఠాత్తుగా మరణించడంతో ఆ బాధిత కుటుంబానికి శ్రీ సుభద సంస్థ భరోసానిచ్చింది. రాయలచెరువు-వేములపాడు మధ్యన జాతీయ రహదారికి సమీపంలో ఉన్న శ్రీసుభద వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఏడాదిగా కాపలాదారునిగా పనిచేస్తున్న బాల సముద్రుడు(63) మంగళవారం గుండెపోటుతో హఠాత్తుగా మరణించిన విషయం విదితమే. బాల సముద్రుడిపై ఆధారపడి జీవిస్తున్న భార్య, కుమారుడు దిక్కుతోచని స్థితిలో పడిపోవడంతో సంస్థ ఎమ్‌డీ అనిత సూచన మేరకు ఆ సంస్థ ప్రతినిధులు కృష్ణంరాజు, శ్రీనివాసులు బుధవారం రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. కర్మకాండ పూర్తి చేసుకోవడానికి శ్రీసుభద సంస్థ అందించిన సాయాన్ని మరువలేమని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ కుటుంబ శ్రేయోభిలాషులు రామసుబ్బయ్య, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో దీపావళి పండుగను జరుపుకోవాలన్నారు. చెడు మీద మంచి దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దీపావళి పర్వదినం జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా చెడుపై మంచి సాధించిన ఈ పర్వదినం ప్రజలందరికి సుఖసంతోషాలు, సౌభాగ్యాలు, సిరి సంపదలు తీసుకరావాలని అందరి జీవితాల్లో ఆనందాలు వెల్లి విరియాలన్నారు. పండుగ సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

మహిమాన్వితానికి నిలువుటద్దం

శ్రీ గిరి మహేశ్వరి శక్తిపీఠం - భక్తుల పాలిట కొంగు బంగారం - ఆధ్యాత్మిక కేంద్రంగా

పీఠంలో వెలసిన నాగేశ్వరి దేవి

పీఠాధిపతి శ్రీ యోగినాథ్ మహారాజ్

క్షేత్రంలో నిర్వహిస్తున్న చండీయాగం

పీఠంలో వెలసిన శివాలయం

పీఠంలో వెలసిన మహేశ్వరిదేవి

పెనుకొండ, అక్టోబర్ 30 ప్రభాతవార్త:

కలియుగంలో ధర్మం తగ్గిపోయింది. ధర్మంతో పాటు దైవభక్తి నశించిపోయింది. పాపం పండిపోతున్నది. ఇలాంటి సమయంలో లోక సంరక్షణార్థం అక్కడక్కడ పీఠాలు, అధ్యాత్మిక కేంద్రాలు, పుణ్యక్షేత్రాలు రూపంలో సనాతనధర్మం రక్షణ కేంద్రాలు వెలుస్తున్నాయి. కలియుగంలో దైవభక్తి ధైవచింతన నశించినప్పటికి ధర్మం నిలబడుతుందని మన పురాణాలు ఇతిహాసాలు చెప్పాయి. ఆ క్రమంలోనే నేటికి పుణ్యక్షేత్రాలు పీఠాలు దేవతా నిలయాలు నెలకొల్పబడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే స్వయం భువుగా వెలసిన మహిమాన్వితమైన ప్రదేశమే శ్రీగిరి మహేశ్వరి శక్తిపీఠం. శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ మండలంలోని కు గ్రామమైన చంద్రగిరిలో వెలసిన పీఠం ఇంది.

స్థలపురాణం... అలనాడు పీఠం ప్రదేశంలో నాగలోకం నుండి జగద్గురు మహర్షి విచ్చేసి వట వృక్షము కింద దీర్ఘకాలం తపస్సు చేసి తన తపోశక్తితో ఈ ప్రాంతంలో శ్రీ మహేశ్వరి దేవి ప్రతిష్టాపన చేసి శక్తిని నెలకొల్పారని స్థల పురాణం చెబుతుంది. అప్పటి నుండి ఇప్పటివరకు అంతర్గతంగా జరిగే దైవిక సంఘటనలు నేపథ్యంలో పీఠం అంతర్భాగంలోనూ ఉపరితలం గాను దైవిక పలు నిదర్శనలు పలు సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అందులో భాగంగానే సుగంధ పరిమళాల వ్యాప్తి సెలయేళ్ల సవ్వడులు కాంతి వెలుగులు రూపంలో దేవత దర్శన భాగ్యాలు భక్తులకు నాటికి నేటికి దర్శన బాగ్యం కలుగుతున్నది. పుట్ట నుంచి ప్రాణలింగ ఉద్భవం వేప చెట్టు నుండి మల్లెపూలు రాలడం, సాయి నాథుని విగ్రహం నుండి విభూతిరాలడం వంటి మహిమాన్వితమైన కార్యక్రమాలు ప్రత్యక్షంగా భక్తులకు దర్శనమిస్తుంటాయని ప్రత్యక్ష సాక్షులు చెబుతుంటారు.

పీఠాధిపతి పరిచయం... క్షేత్రస్థాపకుడు, కారణజన్ముడైన శ్రీ యోగినాథ్ మహారాజ్(దేవేంద్రస్వామి)జీవితంలో కొన్ని దైవ సంఘటనలు చోటుచేసుకున్నాయి. స్వామివారి బాల్యంలో ఉండగా అతని తండ్రి వద్దకు దిగంబర అవధూత విచ్చేసి గ్రామ సమీపంలో శక్తివంతమైన పీఠము ఉందని చెప్పారు. చైత్ర స్థలంలో మీరఉ సామాన్య పూజలు నిర్వహించాలని, మీ బాలునికి మధ్య వయస్సుకు వచ్చిన తర్వాత శక్తిపీఠం గురించి తెలుసుకొని తానంతగా తానే పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక జీవనం వైపు మరలతారని అప్పటివరకు అతనికి ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని ఆదేశించారు. అవధూత చెప్పినట్లుగానే స్వామిజీ తండ్రి నడుచుకున్నారు. ఈ నేపథ్యంలో నాలుగు దశాబ్దాలు కాలం గడిచిన తధానంతరం దేవేంద్రస్వామి 46ఏళ్ల వయస్సులో ఒకరోజు దైవజ్ఞతో తన జీవన సరళిని మార్చుకొని దిగంబర అవధూతను గురువుగా స్వీకరించి లలోక కళ్యాణం కోసం పీఠంలో పీఠాధిపతిగా నిలిచారు. పీఠం వేరుస్వామి వేరూఅనే బావన కాకుండా దైవిక స్థితిలో స్వామి ఉంటూ కుల వర్ణవర్గ గోత్ర పేద ధనిక ప్రేమ ఈర్ష వంటి వాటికి తారతమ్యము లేకుండా ఆర్తించిన వారికి అవిశ్రాంతంగా, అహర్నిశలు దైవసాయం అందిసూనత అధ్యాత్మిక చింతనలో సామాజిక సేవలో వెలగొందుతున్నారు.

పీఠం లక్ష్యం... కలియుగంలో ధర్మం నశించి అధర్మము ప్రబలడంతో మానవ తీయ విలువలు మరచి సమాజం రాక్షసత్వం వైపు నడుస్తున్న పరిస్తుతులలో నేటి బాలలును యువకులను సరైన మార్గంలో వడిపించడం పీఠం ప్రాధమిక లక్ష్యంవారికి సనాతన ధర్మం, నైతిక విలువలు సమాజం ముందున్న సవాళ్ళు సవాతన ధర్మ రక్షణ, దేశ రక్షణ జీవన విధాన శైలిని నేర్చించి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దడమే పీఠం ధ్యేయం...

పీఠం ప్రస్తుతం... క్షేత్రంలో మూడు అతీత శక్తి పీఠాలు వెలసి భక్తులను అలలార్చుతున్నాయి. పీఠంలో శ్రీ మహేశ్వరి అమ్మవారు(క్షేత్ర అదిదేవత)నాగేశ్వరి అమ్మవారు(పీఠం రక్షకురాలు) దేవాలయాలతో పాటుశ్రీ సిద్దేశ్వరస్వామిపీఠం, శ్రీ దత్త పీఠం, కాలభైరవ పీఠం(క్షేత్రపాలకుడు) వేరువేరుగా కొలువై ఉన్నారు. ఒక చోట మూడు పీఠాలు శైవిశవ ఆలయాల ఎవెలసి భక్తులను అల లారు తున్నాయి. పీఠం దర్శన భాగ్యం జన్మజ న్మా ంతర పుణ్య భాగ్యం, ఇచ్చట ప్రతి ఒక్కటి దైవక్షేతో సంభవించిన పీఠంలో అన్నపూర్ణేశ్వరి దయతో నిత్య అన్నదాన కేంద్రం, అశ్విని దేవతల భాగ్యంతో ఆరోగ్య కేంద్రం, షష్టి దేవి కృపతో సంతానం నిలయం, కాలభైవని ఇష్టతో మనోధైర్య నిలయం వెలసిల్లుతున్నాయి. క్షేత్రం దినదినాభివృద్ధి చెందుతున్నది. భక్తుల మనోవేదన మనోవాంఛ, కష్ట నష్టాలు సమస్యలు తీర్చుతూ భక్తుల కొంగు బంగారంగా నమ్మే భక్తులకు నిలుస్తున్నది మహిమలకు నిలువుటద్దంగా నిలుస్తు ధర్మ సందేహాలు, జీవిత గమ్యం పరమార్థం వంటి వాటికి మార్గదర్శకంగా నిలుస్తుంది.

పూజలు, అభిషేకాలు హోమాలు... పీఠంలో నిత్యం పూజాధి కార్యక్రమాలు యజ్ఞాలు, యాగాలు, అధ్యాత్మిక ప్రసంగాలు వేద పండితుల మంత్ర ఘోషణలతో మారుమోగుతుంటుంది. పీఠం, ప్రధాన పండితారాధ్యులు శ్రీ శంకరస్వామి ఆశీస్సులతో శ్రీ శశాంక్ స్వామి, శ్రీ నాగేశ్‌స్వామి చేత ఉత్సవాలు, హోమాలు, యజ్ఞయాగాలు పూజలు నిర్వహించబడుతుంటాయి. శివునికి ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో శివాలయంలో విశిష్ట పూజలు శ్రావణమాసంలో విష్ణువుకి ప్రీతికరం కాగా ఆ మాసాలలో విష్ణుకి ప్రత్యేక పూజలు నిర్వహించబడుతుంటాయి. సమయానుసారం ఆయా దేవతలకు విశేష పూజలు, ఉత్సవాలు జరుగుతుంటాయి. ప్రతి శుక్రవారం శ్రీచక్ర సహిత కుంకుమార్చన, ప్రతి పౌర్ణమికి సత్యనారాయణ వ్రతం, మృత్యుంజయ హోమం, మహేశ్వరి అమ్మవారి పల్లకి ఉత్సవం, ప్రతి శివరాత్రికి విశేష పూజలు నిర్వహించబడుతుంటాయి. పీఠంలో ఆరోగ్య సంతానం వివాహం ఉద్యోగం ఆర్థిక ఆటంక నివారణ పూజలు నిర్వహిస్తుంటారు. క్షేత్రంలో పీతృదోష, నాగదోష, నరదృష్టి నివారణ పూజలు సమయనసారం నిర్వహిస్తుంటారు. మహాలక్ష్మి ప్రసన్న యాగం, మహాఫల ప్రదాత లక్ష్మి యాగం నిర్వహించడం జరుగుతుంటాయి. మాఘమాసంలో గిరిజా కళ్యాణం వసంత పంచంలో రుత్ర భస్మాభిషేకం, గురు పౌర్ణమికి గురుపాద సేవ పంచ గంగల, పంచ పుష్పాలపూజ, కార్తీక పౌర్ణమి నెయ్యివస్త్రంతో జ్వాలాతోరణం దేవి శరన్నరాత్రులలో చండీ హోమం, గ్రామ ఉత్సవాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా వైభవంగా నిర్వహించబడుతుంటాయి. పీఠాన్ని పలు రాష్ట్రాల నుండి నిత్యము భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుంటుంటారు. ఉత్సవాల ప్రత్యేకమాసాలు పవిత్ర దినాలలో వందలాది మంది భక్తులు విచ్చేస్తుంటారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ముడుపులు చెల్లించుకుంటూ మొక్కుబడులు తీర్చుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ జీవితాన్ని పరిపూర్ణం చేసుకుంటున్నారు.

భవిష్యత్తు లో పీఠం....

భవిస్యత్తులో పీఠంలో 23అడుగుల పంచలోహ శ్రీ మహేశ్వరి విగ్రహాన్ని ఏర్పాటుచేసి మహేశ్వరి గర్భంలో 111116భక్తుల గోత్రాలు నిక్షిప్తం చేసి నిరంతరం పూజలు కొనసాగించడం, నవగ్రహాలను విడివిడిగా ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఏ రాశి వారికి ఏ గ్రహ దోషముంటే ఆ గ్రహాన్ని విడిగాప్రదర్శన చేసుకోనేలా వీలు కల్పించడం, రాశుల ప్రకారం పవిత్ర చెట్లను నాటించి వాటికి దోష నివారణ పూజలు చేయించుకొనే అవకాశం కల్పించడం వంటి మహత్తర కార్యక్రమాలను నిర్వహించాలని పీఠాధిపతులు చేస్తున్నారు. క్షేత్ర పరిధిలో గోశాల వేద పాఠశాల నిర్వహించే దిశలో ముందుకు సాగుతున్నారు.

నగరంలో పారిశుద్ధ్య సమస్య లేకుండా చేయడమే మా లక్ష్యం

- నూతన వాహనాల ప్రారంభంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో పారిశుద్ధ్య సమస్య లేకుండా చేయడమే మా లక్ష్యమని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగర పాలక సంస్థ మరికొన్ని నూతన వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు, ఎన్‌సిఏపి నిధులతో 2 జెసిబిలు, 3 ట్రాక్టర్లు, ఒక వాటర్ ట్యాంక్, ఒక నాలా మ్యాన్ వాహనాలను కొనుగోలు చేశారు. బుధవారం ఎమ్మెల్యే దగ్గుపాటి వీటిని మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కమిషనర్ నాగరాజులతో కలిసి ప్రారంభించారు.

ముందుగా వాహనాలకు పూజలు చేశారు. అనంతరం వాటిని ఎక్కడెక్కడ వినియోగిస్తున్నారు, ఇంకా ఏమైనా అవసరం ఉన్నాయా అన్నది మున్సిపల్ అధికారులను అడిగి తెల